నేటి ప్రజావాణి రద్దు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నందున రద్దు చేశామని పేర్కొన్నారు. ప్రజలు గమనించి కార్యాల యానికి రావొద్దని సూచించారు.

నియామక పత్రాల అందజేత

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: ప్రభుత్వ ఆదేశాల మేరకు 2008 డీఎస్సీ అభ్యర్థులకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల టొప్పో చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రాలను అందజే శారు. జిల్లాకు మొత్తం 52 పోస్టులు ఉండగా ముగ్గురు ఏజెన్సీ ప్రాంత అభ్యర్థులు ఉన్న ట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ చేసిన అనంతరం కౌన్సిలింగ్ ద్వారా నియామక ప్రతాలు అందజేసినట్లు డీఈవో రవీందర్ రెడ్డి పేర్కొన్నారు.

సేవాలాల్ వెంకన్నకు సన్మానం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: ఎన్ఐటీ కేరళలో ఆదివారం నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడు కల్లో పట్టణానికి చెందిన రాష్ట్ర సేవాలాల్ సేన కోకన్వీనర్ వెంకన్న నాయక్‌ను ఘనం గా సన్మానించారు. ఈ వేడుకలకు వెంకన్న నాయక్ ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర, బంజరాల సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యా ర్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫె సర్లు మహేశ్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను, నందులాల్, సుమన్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: పాఠశాల విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి నరసింహాస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ ఆడిటోరియంలో పేరణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో అత్యాధునిక వసతులు కల్పించినట్లు తెలిపారు. యాలాద్రి, వీరన్న, శ్రీలత, రజిని, వెంకన్న, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఇద్దరిపై పోక్సో కేసు

తొర్రూరు, ఫిబ్రవరి16 : తొర్రూరు మండలంలో ఇద్దరిపై ఆదివారం పోక్సో కేసులు నమోదైనట్లు ఎస్సై ఉపేందర్ తెలి పారు. కంఠాయపాలెం గ్రామానికి చెందిన బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అలాగే, మాటేడు గ్రామానికి చెందిన వ్యక్తిపై కూడా పోక్సో కేసు నమోదు చేసినట్లు వివరించారు. నిందితులపై దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు.

రచయితల సంఘం కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16: మహబూబాబాద్ రచయితల సంఘం (మ రసం) నూతన కమిటీని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆది వారం గౌరవ అధ్యక్షుడు అహ్మద్ జానీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. మరసం జిల్లా అధ్యక్షుడిగా చింతకుంట్ల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా రమేశ్, కోశాధికారిగా శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడిగా దామోదర్ రెడ్డి, మహిళా కార్యదర్శులుగా యాకమ్మ, ఎదేవి, దీపిక ఎన్నికయ్యారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

వసతులు లేని ఫైర్ స్టేషన్

- ఆరుబయటే ఫైరింజన్ పార్కింగ్
- డోర్నకల్ బీసీ బాలికల హాస్టల్‌లో నిర్వహణ
- సిబ్బందికీ కనీస సౌకర్యాలు కరువు

డోర్నకల్, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలోని ఫైర్ స్టేషన్‌లో కనీస వసతులు కరువుయ్యాయి. అగ్ని ప్రమాదాలు ఆరికట్టేందుకు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం డోర్నకల్, సీరోలు, గార్ల మండలాలకు అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసింది. 2023 అక్టోబర్‌లో అప్పటి ఎమ్మెల్యే రెడ్యా నాయక్ దీన్ని ప్రారంభించారు. వాస్తవానికి అగ్నిమాపక కేంద్రం అమ్మపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మించాల్సి ఉంది. కానీ ఆ భూమి కోర్టు కేసులో ఉండడంతో తాత్కాలికంగా డోర్నకల్ బీసీ బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టలేదు. అగ్ని ప్రమాదం జరిగిదంటే శరవేగంగా వెళ్లి మంటలార్పి ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా చేసే ఫైరింజన్‌కు రక్షణ లేకుండా పోయింది. ఫైరింజన్ పెట్టేందుకు కనీస నీడ, షెడ్డు లేదు. ఫైరింజన్‌కే కాకుండా ఫైర్ సిబ్బం దికి సైతం కనీస వసతులు లేకుండా పోయాయి. మరుగుదొడ్లు, నీటి వసతి లేక సిబ్బంది ఇబ్బందులు

డోర్నకల్ అగ్నిమాపక కేంద్రంలో బయట పార్కు చేసిన ఫైరింజన్

కనీస వసతులు లేని మరుగు దొడ్లు

పడుతున్నారు. అగ్నిమాపక కేంద్రం చుట్టూ ప్రహరీ లేకపోవడంతో విష కీటకాలు లోపలికి వస్తున్నాయి. దీంతో భయాందోళనతో విధులు నిర్వర్తించాల్సి వస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, గదులకు తలుపులు సరిగా లేక కోతులు లోపలికి వచ్చి వస్తువులు తీసుకెళ్తున్నాయి. మున్సి పల్ నల్లా నీటితో సిబ్బంది సరిపెట్టుకుంటున్నారు. కనీసం బోరు వసతి కూడా లేదు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఫైర్ స్టేషన్ గురించి పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. ప్రజాప్రతినిధులు చొరవ చూపి నూతన భవనం నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ఫైర్ సిబ్బంది కొరత

ఫైర్ స్టేషన్‌ను సిబ్బంది కొరత కూడా వేధిస్తున్నది. అగ్ని మాపక కేంద్రానికి మొత్తం 16 మంది సిబ్బంది ఉండాలి. కానీ ప్రస్తుతం ఫైర్ మెన్లు 3, ఎల్ఎఫ్‌లు 2, డ్రైవర్లు 2, ఎస్ఎఫ్‌వో 1 మొత్తం 8 మంది మాత్రమే ఉన్నారు. ఇంకా ఏడుగురు ఫైర్‌మెన్లు, ఒక డ్రైవర్ అవసరం ఉంది. తక్కువ మంది సిబ్బంది ఉండడంతో సెలవు కూడా పెట్టలేని పరిస్థితి ఉందని ఉద్యోగులు వాపోతున్నారు. కాగా, వేసవి నేప థ్యంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నం దున సరిపడా సిబ్బందిని నియమించాలని స్థాని కులు కోరుతున్నారు.

గంట్లకుంటలో దుర్గామాత వేడుకల్లో మాజీ మంత్రి దయాకర్‌రావు

గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలి

మాజీ మంత్రి దయాకర్ రావు

పెద్దవంగర, ఫిబ్రవరి 16 : గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుభి క్షంగా ఉండాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండ లంలోని గంట్లకుంట గ్రామంలో ఆదివారం దుర్గామాత ఉత్సవాలు నిర్వహిం చగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో ప్రతి పండుగకు గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్‌కుమార్, నాయకులు యాదగిరిరావు, సుధీర్‌కుమార్, రాము, శ్రీనివాస్, భాస్కర్‌రావు, పూర్ణచం దర్, కుమారస్వామి, పటేల్ నాయక్, హరీశ్, వీరన్న, భిక్షపతి పాల్గొన్నారు.

బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్ఎంపీలు

శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలి

కురవి, ఫిబ్రవరి 16 : శిక్షణ పొందిన 13వేల మంది పారా మెడిక్స్‌కు సర్టి ఫికెట్లను వెంటనే జారీ చేయాలని ఉమ్మడి వరంగల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్టల నాగేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆది వారం కురవి, సీరోలు మండలాల సంఘం సమీక్షా సమావేశం, ఏడో వార్షిక మహాసభ మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ సం దర్భంగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలపై అధికారుల దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి శిక్షణ ఇప్పించి, సర్టిఫికెట్లను ఇవ్వాలన్నారు. ఈ నెల 18న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే బహిరంగసభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. మానుకోట మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో అంబటి వీరభద్రం, అవిరె మోహన్‌రావు, వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి వెంకటాచారి, సంఘం కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు పీ సురేందర్, శ్రీశైలం, ఉపాధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాసాచారి, శ్రీనివాస్, గోపి, యాకూబ్, మహేశ్, అంగడి నర్సయ్య, జేవీ రమణ, నాగేశ్వర్‌రావు, సతీశ్, గోల్కొండ వీరన్న పాల్గొన్నారు.

8 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

కురవి(సీరోలు), ఫిబ్రవరి 16 : ఎనిమిది క్వింటాళ్ల నల్లబెల్లాన్ని ఆది వారం పట్టుకున్నట్లు సీరోలు ఎస్సై నగేశ్ తెలిపారు. బీదర్ నుంచి సీరోలు మండల కేంద్రానికి తవేరా వాహనం వస్తుండగా వాహనాల తనిఖీల్లో అను మానం వచ్చి పరిశీలించినట్లు పేర్కొన్నారు. అందులో 8 క్వింటాళ్ల నల్లబెల్లం లభ్యమైనట్లు తెలిపారు. జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులను పట్టుకుని, వాహ నాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఎల్లంపేట క్రాస్ వద్ద..

మరిపెడ : మండలంలోని ఎల్లంపేట క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా తరలి స్తున్న నల్లబెలం పట్టుకున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఆటోలో తరలిస్తున్న క్వింటా నల్ల బెల్లం, 10 కేజీల పట్టికను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే, సూర్యపేట జిల్లా మద్దిరాల మండలం మామిళ్లమడవకు చెందిన ఎస్‌కే సైదులును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

కురవిలో యోగా ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు

ఆధ్యాత్మిక చింతనతో ఆరోగ్యం

కురవి, ఫిబ్రవరి 16 : యోగా, ధ్యానం వంటి ఆధ్యాత్మిక చింతనతో మాన సికోల్లాసం, సంపూర్ణ ఆరోగ్యం దక్కుతుందని విశ్వం జీవిత పాఠశాల(యూ నివర్సల్ లైఫ్ స్కూల్) వ్యవస్థాపకుడు మాస్టర్ విశ్వం అన్నారు. మండల కేంద్రంలో 'కాంతిదర్శనం-ఆధ్యాత్మిక జీవనం' ప్రచారంలో భాగంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అన్నదాన సత్రంలో వాయిస్ ఆఫ్ బస్టాండ్ బలగం సహకారంతో ఆదివారం ఒక రోజు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో ఆరోగ్య సూత్రాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగా అభ్యసనాలతోపాటు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందజే శారు. వాయిస్ ఆఫ్ బస్టాండ్ బలగం చిన్నం గణేశ్, సరస్వతి, సువర్ణల కోరిక మేరకు కురవిలో వర్క్‌షాప్ పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రాపర్తి శ్రీనివాస్, జ్యోత్స్న, చిత్తనూరి శ్రీనివాస్, రమేశ్, రమాదేవి, రేణుక, జననీ, సునీత, కర్నాటి వాసు, చిన్న భాస్కర్, నాగమణి పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ(ఎస్), బిచ్చాతండా, సోమ్లా తండాలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోడ లక్ష్మణ్ నాయక్, గుగులోతు నరేశ్, హరిలాల్, చందులాల్, వెంకన్న, జహీందర్, శశి, కేశ్య, భానుచందర్, తిరుపతి, వెంకటేశ్, వీరన్న, తిరుపతి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 : గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరూ మూడు మొక్కలను నాటి కేసీఆర్‌కు పుట్టిన రోజు కాను కగా ఇవ్వాలని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త జోగి నపల్లి సంతోష్ కుమార్ పిలుపులో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం కేసీఆర్ పుట్టిన రోజు పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా కేసీఆర్ అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటాల న్నారు. ఈ మహోన్నత కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముత్యం వెంకన్న, మహబూబ్ పాషా, సలీం, జానీ, యుగేంధర్, రాజేశ్, రాము, సంపత్, అమీర్, నవీన్, ఉదయ్ పాల్గొన్నారు.

మొక్క నాటిన అనంతరం మాట్లాడుతున్న మాజీ ఎంపీ కవిత

నేడు కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను పట్టణంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు.

బైక్‌ను ఢీకొన్న కారు.. ముగ్గురికి గాయాలు

కురవి, ఫిబ్రవరి 16 : ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి కారు ఢీకొన్న ఘట నలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘట శనివారం రాత్రి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కురవికి చెందిన కొండ లింగన్న, అతడి భార్య జ్యోతి ఇద్దరు బైక్‌పై కురవి నుంచి మహబూబాబాద్‌కు శనివారం రాత్రి వెళ్తున్నారు. జ్యోతి మహబూబా బాద్‌లోని మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగం చేస్తోంది. విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఈ క్రమంలో సీరోలు నుంచి లోకేశ్ అనే వ్యక్తి కారులో కురవి మీదుగా మానుకోటకు వెళ్తూ బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై వెళ్తున్న లింగన్న, జ్యోతికి తీవ్రగాయాలయ్యాయి. కారు నడుపుతున్న లోకే శ్‌కు సైతం గాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. తీవ్రగాయాలైన భార్యాభర్తలను వైద్యుల సలహా మేరకు ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నారు.

108 వాహనంలో ఒడిశా కూలీ ప్రసవం

డోర్నకల్, ఫిబ్రవరి 16 : ఓ మహిళా కూలీ 108 వాహనంలో ప్రసవించింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన మహిళ రాడ్ మాలీ గొల్లచర్ల ఇటుక బట్టీలో పని చేస్తున్నది. ఆది వారం ఆమె ప్రసవ వేదనలో బాధప డుతుంటే 108 వాహనానికి సమా చారం అందించారు. పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎ న్‌టీ షమీనా వాహనంలోనే ప్రసవం చేశారు. రాడ్ మాలీ మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం మహబూబాబాద్ ఏరియా దవాఖానలో చేర్పించారు.

వాహనంలో ప్రసవించిన మహిళ

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 16 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు వెంకటరమణ అన్నారు. ఆది వారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషనపై అన్ని రాజ కీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలని కోరారు. శాసన సభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. డోలి సత్యనారాయణ, మురళీధర్ స్వామి, మైస నాగయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మిర్చికి మద్దతు ధర కల్పించాలి

కేసముద్రం , ఫిబ్రవరి 16 : మిర్చికి క్వింటాల్‌కు రూ.25వేల మద్దతు ధర కల్పించాలని సీపీఎం జిల్లా నాయకుడు మార్తినేని పాపారావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావే శంలో ఆయన మాట్లాడారు. వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మిర్చిని మద్దతు ధరతో నాబార్డ్ లేదా మార్క్‌ఫెడ్ సంస్థలతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు ధర లేకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గోడిశాల వెంకన్న, చాగంటి కిషన్, అల్పుగొండ సావిత్రి, జాటోత్ వెంకన్న, జలేందర్ పాల్గొన్నారు.

నర్సింహులపేటలో తాగునీటికి కటకట

- ఐదు రోజులకు ఒకసారి నీటి సరఫరా
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నర్సింహులపేట, ఫిబ్రవరి 16 : మండల కేంద్రంలో మంచినీ టికి తిప్పలు పడుతున్నారు.. బిందెడు నీటికోసం మహిళలు, ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. మండల కేంద్రంలో తాగు నీటిని నల్లాల ద్వారా ఐదు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నా రంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చిన ప్రజలకు తాగు నీటి వసతి లేకపోవ డంతో డబ్బులు చెల్లించి తాగాల్సిన పరిస్థితి నెలకొంది. దీన్ని ఆస రాగా చేసుకుని 20 లీటర్ల నీటి క్యాన్‌కు రూ.15 చొప్పున విక్ర యిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామంలో ఏదైన కార్యం జరిగితే వంట కోసం వాటర్ ట్యాంకర్ తెప్పించుకోవాల్సి వస్తున్నది. కొన్ని రోజులుగా మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులకోసారి నీరు వస్తే

ఇంట్లోకి జీపీ ట్యాంకర్ నీరు తీసుకుంటున్న గ్రామస్తులు

ఎలా సరిపోతాయని ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే వేస విలో మంచినీటి కష్టాలు ఎలా ఉంటాయోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో యాకయ్యను వివరణ కోరగా తాగునీటి ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, గ్రామం లోని బావితోపాటు అద్దెకు బావులు తీసుకుని మంచినీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

54 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు

కురవి, ఫిబ్రవరి 16 : ఆరు పదుల నుంచి ఏడు పదుల లోపు వయసులోనూ చిన్ననాడు కలిసి చదువుకున్న తోటి స్నేహితులను చూడగానే చిన్న పిల్లలయ్యారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యా యులను గుర్తు చేసుకున్నారు. జీవితంలో స్థిరపడిన స్నేహితులతో ఒక్కరోజు ఆడిపాడారు. మండలంలోని బలపాల గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో 1971-1972లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు 54 ఏళ్ల తర్వాత ఒక చోట చేరారు. హైస్కూల్ ఆవర ణలో ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనం కనులపండువగా జరిగింది. పాఠశాలలో కలియ తిరుగుతూ నాటి జ్ఞాపకాలను నెమరువేసుకు న్నారు. కిలారి అశోక్ బాబు, చింతలమోహన్ రావు, చిక్కా వెంక టేశ్వర్లు, తాటికొండ మల్లారెడ్డి, రావూరి విమల, దార నర్సింహా రావు, రావూరి రమేశ్, ఈడిగిరాల ఐలయ్య, బొల్ల వసంత, గరక వెంకటేశ్వర్లు, కే పద్మ కలుసుకున్నారు. వారితో కలిసి చదువుకుని మృతిచెందిన తోటి మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్ర మంలో నామా సైదులు, రావూరి ప్రభాకర్‌రావు, అంబటి వెంక టనారాయణ తదితరులు పాల్గొన్నారు.

42 ఏళ్ల తర్వాత..

నర్సింహులపేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 42 ఏళ్ల క్రితం చదువుకున్న నాటి విద్యార్థులు ఆది వారం కలిశారు. తాతల వయసులో కలుసుకుని బాగోగులు తెలు సుకున్నారు. 1982-83లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు, నాటి గురువులైన స్వామి, భిక్షం, దక్షణమూర్తిని సన్మా నించారు. కార్యక్రమంలో నిరంజనాచారి రాధాకృష్ణ, కృష్ణమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, లలిత, శోభరాణి, పద్మ, అరుణ పాల్గొన్నారు.

కురవి: బలపాల హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు

నర్సింహులపేట : నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

నెల్లికుదురు మండలం భీమానాయక్ తండాలో పర్యటిస్తున్న కేసీఆర్(ఫైల్)

మానుకోట ఉద్యమం మరో చరిత్ర

ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ) : 'తెలంగాణ ఉద్యమంలో మానుకోట ఉద్యమం మరో చరిత్రగా నిలిచిపోయింది. తెలంగాణపై సీమాంధ్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు చేస్తున్న కుట్రను అడ్డుకునేందుకు కేసీఆర్ పిలుపు మేరకు మానుకోటలో సీమాంధ్ర నాయకులను రాకుండా అడ్డుకున్నాం. ఇందుకు తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు కాల్పులు జరిపారు. సీమాంధ్ర నాయకు లకు ఇక్కడ తొత్తులుగా వ్యవహరిస్తున్న వారిపై ఉద్యమకారులు రాళ్ల వర్షం కురిపించారు. ఈ దెబ్బతో తెలంగాణ ఉద్యమం మరో స్థాయికి చేరింది. కేసీఆర్ మానుకోటకు ఉద్యమ సమయంలో పలుమార్లు వచ్చారు. తొర్రూరులో భారీ బహిరంగ సభ నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి నెల్లికుదురు మండలం దామా తండాకు చేరుకొని తండా నిద్ర చేశారు. మరుసటి రోజు యాప పుల్లతో పండ్లు తోము కుంటూ తండాలు ప్రతి ఇంటిని తిరిగి వారి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. ఇక్కడ పుట్టిన ఆలోచనతోనే తండాలను గ్రామ పంచా యతీలుగా చేస్తే తప్ప అభివృద్ధి సాధ్యం కాదని ఆనాడు కేసీఆర్ నిర్ణ యించారు. మానుకోట జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదా నంలో 20వేల మందితో విద్యార్థుల సదస్సు నిర్వహించి విజయవం తంగా పూర్తి చేశాం. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో 30 లక్షల మందితో పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభ నిర్వహించి విజయ వంతంగా పూర్తి చేశాం. కేసీఆర్ సార్‌కు మొదటి నుంచి ఉమ్మడి వరం గల్ జిల్లా అంటే ఎంతో ప్రేమ. పార్టీ ఏ పిలుపు ఇచ్చిన వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండేదని సార్ చెప్పేది. ఉద్యమ సమ యంలో తిరిగి సమస్యలు తెలుసుకున్న కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ఆ సమస్యలన్నీ ఒక్కొక్కటిగా తీర్చాడు. ఉద్యమ నేత కేసీఆర్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటున్నాం'.

పాకల సరస్సు వద్ద మాజీ ఎమ్మెల్యే రెడ్యాతో మాజీ కౌన్సిలర్లు

విజయం దిశగా పని చేయాలి

మరిపెడ, ఫిబ్రవరి 16 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ విజయం సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయా లని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఇటీ వల పదవీ కాలం ముగియడంతో మరిపెడ పురపాలక సంఘం మాజీ పాలక వర్గం జిల్ల